# వడ్డె ఓబన్న చరిత్రను భావితరాలకు అందించాలి-బోదాసు నర్సింహా

**తెలంగాణ వీణ/తార్నాక:**

వడ్డెర జాతి యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్రను క్రోడీకరించి భావితరాలకు అందించాలనీ మాణికేశ్వర్నగర్ వడ్డెర సంఘం నాయకులు బోదాసు నర్సింహా అన్నారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతీలో నిర్వహించిన వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలకు మాణికేశ్వర్నగర్ నుంచి పలువురు వడ్డెర సంఘం నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటం వద్ద పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాల్, ఆంజనేయులు, శ్రీనివాస్, దేవేందర్ తదితరులున్నారు.




# ఏఐవైఎఫ్ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ..

**తెలంగాణవీణ, కాప్రా**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో నూతన సంవత్సర 2025 కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ యువజన, విద్యార్థి సమస్యల పరిష్కార అజెండానే ఏ ఐ వై ఎఫ్ ప్రధాన కర్తవ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన అభివృద్ధి కోసం, ఉపాధి అవకాశాలు కల్పన కోసం నిర్దిష్టమైన విధానాలు అవలంబించాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని వారు ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, పేరబోయిన మహేందర్ కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్ ,మస్క సుధీర్, శివ కుమార్,నవీన్, జగదీష్,హేమంత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి తొక్కిసలాటలో అసలు దోషి చంద్రబాబే

## సొంతవారికి పదవులు కట్టబెట్టడంలోనే బాబుకు శ్రద్ధ-ఘాటు విమర్శలు చేసిన మాజీమంత్రి రోజా

**తిరుపతి,జనవరి11(తెలంగాణ వీణ):**

తిరుపతి తొక్కిసలాట ఘటనలో అసలు ముద్దాయి సెం చంద్రబాబు నాయుడు అని మాజీమంత్రి ఆర్కె రోజా అన్నారు. తొక్కిసలాటతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్న సిఎం, డిప్యూటీ సిఎంకు బుద్ధిరాలేదని అన్నారు. చంద్రబాబు తన మనుషులను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, భక్తుల మీద ప్రేమ, అనుభవం లేనివారికి పదవులు ఇస్తున్నారని రోజా వ్యాఖ్యానించారు. హిందూవులంటే చంద్రబాబుకు గౌరవం లేదా అని రోజా ఆరోపణలు చేశారు. వెంకయ్య ' చౌదరి' కావడాన్నే పదవి ఇచ్చారా? తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయినా చంద్రబాబు మేల్కో లేదని, తిరుపతి తొక్కిసలాటలో మొదటి ముద్దాయి చంద్రబాబు అనే ఆమె అన్నారు. సరైన సంఖ్యలో పోలీసులను పెడితే తొక్కిసలాట జరిగేది కాదని, ఈ హత్యలు కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేసినవేనని, లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని మీకు తెలియదా? మద్యం పాలసీని మారుస్తారు కానీ టోకెన్ సిస్టం ను మార్చరా?? అని ప్రశ్నిచారు. తొక్కిసలాటకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ ఎందుకు బుక్ చేయలేదు? అని రోజా మండిపడ్డారు. తెలిపారు. శిక్షించాలన్నారు. టిటిడి ఛైర్మన్, ఈవో, జేఈవో తప్పు చేశారని పవనే చెప్తున్నారని రోజా స్పష్టం చేస్తున్నారు.




# పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించిన విజయ హై స్కూల్ కారస్పాండెంట్ రాజేశ్వర్








**తెలంగాణ వీణ, కాప్రా :**

కాప్రా విజయ హై స్కూల్ లో సంక్రాతి వేడుకలలో భాగంగా స్కూల్ విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమనికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి విచ్చేసారు,ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి వందన 3000, రెండవ బహుమతి స్వప్న 2000, మూడవ బహుమతి రమ్య ల కి 1000, నగదు రూపంలో అందజేశారు, ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి పండగ ను విజయ స్కూల్ యాజమాన్యం అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పిల్లలతోపాటు వారికీ తల్లీ తండ్రులను భాగస్వాములను చేస్తూ పండుగల యొక్క విశిష్టతలను పిల్లలకు తెలియ చేయాలన్న ఉదేశ్యం తో ఈ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగ ఉందఅన్నారు.విద్యార్థులకు

విద్య బుద్దులతో పాటు విశాలమైన అట స్థలం నిర్వహించడం సంతోషంగ ఉందాన్నారు పాఠశాల కారస్పాండెంట్ రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రతి పండగకు ఈలాంటి కార్యక్రమలు నిర్వహిస్తూ పిల్లలకు ప్రోసాహం అందిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోప్పనూరి వీణ,పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు తదితరులు పాలుగోన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ, కాప్రా**

ఉప్పల్ నియోజకవర్గం డా ఏ స్ రావు నగర్ డివిజన్ ఎం ల్ ఏ క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకుల సహాయ సహకారంతో ఈ సీ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పద్మిని , కార్యదర్శి జగ్గ రాజు , కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్, బిక్షపతి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తార్నాక డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ గా ఉపేందర్ యాదవ్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ గా ఉపేందర్ యాదవ్ నియమితులైన సందర్భంగా మాజీ మేయర్ బండ కార్తీక కా చంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి ఉపేందర్ యాదవ్ కు శాలువతో సన్మానం చేశారు తార్నాక డివిజన్ కు మంచి పేరు తీసుకురావాలని ఉపేందర్ యాదవ్ ను కోరారు ఈ సందర్భంలో బిజెపి సీనియర్ లీడర్ బండ చంద్రారెడ్డి బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ పోచయ్య యాదవ్ బిక్షపతి యాదవ్ శ్రీనివాసచారి బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న రజక సెల్ నాయకులు కొన్న సంపత్ బీజేవైఎం నాయకులు మణికంఠ చరణ్ రాజ్ రాజ్ కుమార్ మల్లికంటి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం సంక్రాంతి సంబరాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జియం గోపాల్ రెడ్డి, ఏజియం బాల పరమేశ్వర్ రావు, ప్రధానో పాధ్యాయులు విచ్చేసి భోగి మంటతో జ్యోతి ప్రజ్వలన చేసి పండుగ సంబరాలను ప్రారంభించారు. పాఠశాల దశనుండే విద్యార్థులు మన సంస్కృతీ సాంప్రదాయాలను తెలుసుకొని వాటిని కాపాడుకోవాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ సంబరాల్లో భాగంగా చిన్న పిల్లలకు భోగి పళ్ళుపోసారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని అందరినీ అలరించారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా విద్యార్థుల తల్లి దండ్రులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగరేయటం వంటి కార్యక్రమాలు చేప్పట్టారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం కూడా పాల్గొన్నారు. విద్యార్థులు హరిదాసు, బుడబుక్కల వారి వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.





# యువకుల మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జనవరి11(తెలంగాణ వీణ):**

సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లో పడి హైదరాబాద్కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్లోని ముషీరాబాద్కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

